నవభూమి
www.navabhoomi.in
6 విజయవాడ సోమవారం 19,మే 2025

# వాహనాల పార్కింగ్ లేక ఇక్కట్లు



**పోరుమామిళ్ల-నవభూమి :** పట్టణ జనాభాతోపాటు వాహనాల సంఖ్య పెరిగే కొద్దీ పార్కింగ్ స్థలాల్లే ప్రధాన రహదారిపైనే ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలుపుతున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్య పెరిగి అటు పట్టణవాసులు ఇటు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పోరుమామిళ్లలో కాలానుగుణంగా షాపులు పెరగడం, గ్రామీణ ప్రాంతా ల్లోని వారు పోరుమామిళ్లకు రావడంతో వాహనాల సంఖ్య పెరిగి పార్కిం గ్ స్థలం లేకపోవడంతో రోడ్లుక్కనే వాహనాలు నిలిపి వ్యాపార లావా దేవీలు చూసుకుని తాపీగా పని పూర్తయ్యేక వెలుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పోరుమామిళ్ల రోడ్డు విస్తరణ పనులకు సంబంధించి రోడ్డు 80 అడుగుల వెడల్పుతో డ్రైనేజీ ఫ్లాట్‌ఫారం, రోడ్లు నిర్మించాలని టెండర్లు జరిగి పనులు జరిగినా అర్థాంతరంగా అవి ఆగిపో వడంతో వాహనదారులకు ప్రజలకు ఇబ్బందులు ఎక్కువయ్యాయి. ఉన్న రోడ్డు కుదించుకుపోవడం, టూవీలర్ కూడా పెట్టుకోవడానికి స్థలం లేకపో వడంతో షాపుల ముందు వాహనాలను నిలిపివేస్తున్నారు. అంతేకాక ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో రోడ్డు పక్కనే కార్లు, జీపులు పెట్టడంతో వాహనాల రాకపోకలకు ప్రజలు రోడ్డు దాటాలన్నా ఇబ్బందిక ర పరిస్థితులు నెలకొన్నాయి. ఆంధ్రప్రదేశ గ్రామీణ బ్యాంకు సమీపంలో బ్యాంకుకు వచ్చే వారికి పార్కింగ్ స్థలంలేకపోవంతో రోడ్లు పైనే వాహనా లు నిలుపుతన్నారు. అలాగే స్టేట్‌బ్యాంకు వద్ద కూడా ఇదే పరిస్థితి ,నెలకొంది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో పోరుమామిళ్లలో ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుంది. మహాత్మాగాం?ధీ విగ్రహం సర్కిల్, ఆర్టీసీ బస్టాండు, వరికుంట్ల బస్టాండు ఏరియాలో ఎక్కువగా జన సమూహం ఉంటుండడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి.

## పెదపాడు శాఖా గ్రంథాలయంలో శిక్షణ తరగతులు





**దెందులూరు మే 18 నవభూమి::**పెదపాడు శాఖా గ్రంధాలయం నందు ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఆదివారం విద్యార్థిని విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ శ్రీ వి. సత్యనారాయణ గారు "సరోజినీ నాయుడు"గారి జీవిత చరిత్రను విపులంగా తెలియపరచి , వీరి తల్లిదండ్రులు డాక్టర్ అఘోరనాథ చటోపాధ్యాయ, సుందరీ దేవి వీరికి తొలి సంతానంగా సరోజినీ నాయుడు ది:13/02/1879 లో జన్మించినారు. వీరు జన్మత కవయిత్రి,వీరిని భారత కోకిల అని ప్రశంసించే వారు. ఆమె కవితలు రచనలకు "కైసర్-ఇ- హింద్" బంగారు పతకాన్ని సరోజిని నాయుడుకి సంపాదించి పెట్టాయి.తరువాత మహాత్మా గాంధీ గారు, నెహ్రూ గారితో పరిచయాలు వారితో కలిసి స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారు. 1947 ఆగస్టు 15న భారతదేశనికి స్వతంత్రం వచ్చిన తర్వాత దేశంలో అతి పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ కు ఈమె తొలి మహిళా గవర్నర్ గా పనిచేశారని తెలియజేశారు. అనంతరం పాణ్యం రామ శేష శాస్త్రి రచించిన "అనగనగా యదార్ధ గాథలు"అనే పుస్తకం నుండి "పిల్లల పెంపకంలో క్రమశిక్షణ" అనే నీతి కథను రీసోర్స్ పర్సన్ అట్లూరి సతీష్ కుమార్ విద్యార్థులచే చదివించడం, పుస్తక పఠనం చేయించడం, చదవటం నాకు ఇష్టం అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తరువాత ఆటవిడుపులో భాగంగా బాల,బాలికలకు ఇండోర్ గేమ్స్" లూడో మరియు స్నేక్ గేమ్స్"నేర్పించి ఆడించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు 16 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనినారు. ఈ కార్యక్రమం అంతయు పెదపాడు గ్రంథాలయ అధికారి దుగ్గిపోగు జాన్ బాబు గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.పాల్గొనిన విద్యార్థిని విద్యార్థులకు స్నాక్స్ పంచిపెట్టడం జరిగినదని తెలియజేశారు.

## జవాన్లు సేవలు ప్రజలు ఎప్పటికి మరువలేరు

### కొల్లేరు సంక్షేమ సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి





**దెందులూరు మే 18 నవభూమి:**2001లో ఐదుగురు ఉగ్రవాదులు ఆర్మీ డ్రెస్సులు వేసుకొని అంబాసిడర్ కార్ లో పార్లమెంట్ గేటు నెంబర్ ఒకటి వైపు వేగంగా దూసుకొచ్చారు. పార్లమెంట్ మీద దాడి చేసి 200 మంది ఎంపీలను మట్టు పెట్టాలనేది ఉగ్రవాదుల వ్యూహం. అదే సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ అయిన కమలేష్ యాదవ్ కార్ స్పీడ్ లో తేడాను గమనించి ఏదో తప్పు జరుగుతుందని భావించి కారు ఆపడానికి కారు వెంబడి పరిగెత్తింది. పార్లమెంట్లో సాధారణ సెక్యూరిటీ పోస్ట్ లో ఉన్న వాళ్ళ దెగ్గర ఆయుధాలు ఉండకూడదు అనే రూల్ వలన చేతిలో ఆయుధం లేని ఆమె పైన ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపి దాడి చేసి 11 బుల్లెట్లు ఆమె కడుపులో దింపారు. చనిపోయే చివరి నిమిషంలో కూడా వాకీటాకీలో ఉగ్రవాదులు పార్లమెంట్లోకి వచ్చారని సెక్యూరిటీని అలర్ట్ చేసి వారిని మట్టుపెట్టి చంపేంత సమయం వారికి ఇచ్చింది .200 మంది %వీూ% ల ప్రాణాలను కాపాడిన ఆమె వీరత్వానికి నిజంగా సెల్యూట్ అని మనం దేశ రక్షణ కోసం నిరంతరం పనిచేస్తున్న జవాను లకు దేశ ప్రజలందరూ రుణపడి ఉంటారని దెందులూరు నియోజకవర్గ మహిళా నాయకురాలు పైడిచింతపాడు గ్రామానికి చెందిన కొల్లేరు సంక్షేమ సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి అన్నారు.

## నూతన పెట్రోల్ బంక్ ప్రారంభించిన జిల్లా డిసిసిబి చైర్మన్,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు



**దెందులూరు మే 18 నవభూమి:**గోపాలపురం నియోజకవర్గం లక్ష్మీపురం గ్రామంలో ఎర్రమిల్లిపాడు రాజేష్ , షేక్ రెహమాన్ నూతనంగా నిర్మించుకున్న రైతువారి డీజిల్ బంక్ ప్రారంబించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ మరియు ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు ప్రారంభించారు. అన్నివేళలా రైతులకు వాహనదారులకు అందుబాటులో ఉండి నాణ్యమైన సేవలందించాలని గన్ని వీరాంజనేయులు నిర్వాహకులను కోరారు.ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండల పార్టీ అధ్యక్షులు వేములపల్లి సుధీర్ , మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# జనసేన జెండా దిమ్మెల ఆవిష్కరణ

◆ ముఖ్యఅతిథిగా పాల్గొన్న గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె





**బాపట్ల - నవభూమి :** బాపట్లలో జనసేన పార్టీ బలోపేతానికి విన్నకోట సురేష్ చేస్తున్న కృషి అభినందనీయమని గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు చెప్పారు. ఆదివారం బాపట్ల పట్టణంలో విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జనసేన పార్టీ జెండా దిమ్మెల ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జండా దిమ్మల ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టిన ఊరు బాపట్ల అని అటువంటి బాపట్లలో జనసేన పార్టీ మరింత బలం పుంజుకోవాలని ఆకాంక్షించారు. బాపట్లలో జనసేనకు విశేషమైన ఆదరణ లభిస్తుందని రానున్న రోజుల్లో పూర్తిస్థాయిలో జనసేన పార్టీ బాపట్లలో పట్టు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా కూటమిలో భాగంగా రాష్ట్రంలో నాణ్యమైన పాలన అందిస్తూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రజల మన్ననలు పొందుతున్నారని రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా బాపట్ల జనసేన నాయకుడు, అఖండ ఫౌండేషన్ అధ్యక్షుడు విన్నకోట సురేష్ బాపట్ల నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతం చేయడమే లక్ష్యంగా తాను ముందుకు సాగుతున్నానని తనకు బాపట్ల జనసేన శ్రేణుల నుండి ఎంతగానో ప్రోత్సాహం లభిస్తుందన్నారు. రానున్న రోజుల్లో బాపట్ల నియోజకవర్గ వ్యాప్తంగా జనసేన పార్టీ కార్యక్రమాలు నిర్వహించి పార్టీని మరింత ప్రజలలోకి తీసుకెళ్లే విధంగా కృషి చేస్తానన్నారు. ఆదివారం బాపట్లలో 8 వార్డులలో జనసేన పార్టీ జెండా దిమ్మెలు ఆవిష్కరించడం జరిగిందన్నారు. దిమ్మెల ఆవిష్కరణ కార్యక్రమానికి జనసైనికులు అందించిన ప్రోత్సాహం మరువలేనిదని జనసేన పార్టీ బలోపేతంతో పాటు జన సైనికులకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాలన పట్ల ప్రజలు ఆకర్షితులవుతున్నారని రాష్ట్రంలో పాలన సవ్యంగా జరిగేలా కృషి చేస్తున్న ఉప ముఖ్యమంత్రి కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. జనసేన పార్టీ బలోపేతానికి జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు సూచనలు పాటిస్తూ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, విష్ణు మొలకల చంద్రమోహన్, మాడసాని బాలాజీ, కత్తి నాగలక్ష్మ లీగల్ అడ్వైజర్ కారుమూరి ఆంజనేష్, మాసా కళ్యాణ చక్రవర్తి, మహేష్, ఏసోబు, కామిశెట్టి సాయిబాబు, ధర్మారావు, వినోదు తదితరులు పాల్గొన్నారు.



# త్వరలో రైతుల ఖాతాల్లోకి అన్నదాత సుఖీభవ డబ్బులు

### మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**అనంత పురం మే 18 నవభూమి :**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల మేనిఫెస్టో మేరకు అర్హులైన ప్రతి రైతుకు త్వరలో ప్రభుత్వం వారి ఖాతాల్లోకి అన్నదాత సుఖీభవ ద్వారా పెట్టుబడి సాయం అందజేస్తుందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. టిడిపి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన రైతులకు ఏడాదికి రూ.20 వేలు మూడు దశల్లో వారి ఖాతాల్లోకి జమ చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే సంబంధిత రైతుల వివరాలు ఆయా మండల వ్యవసాయ శాఖ అధికారుల వద్ద సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. కొత్త చెరువు మండలంలో జరిగిన పలు వివాహానికి అదివారం హాజరైన సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. అదేవిధంగా ప్రతి ఇంట్లో ఎంతమంది చదువుకొనే పిల్లలు ఉంటే అంతమందికి జూన్ లో తల్లికి వందనం కింద వారికి రూ.15 వేలు ప్రభుత్వం జమ చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఆగస్టులో మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు సౌకర్యం కల్పించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మిగతా హామీలను దశలవారీగా తూచా తప్పకుండా అమలు చేసి తీరుతామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడించారు. ఏపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.3వేల పింఛన్ 4 వేలకు పెంచి మూడు నెలలకు ఒకేసారి 65 లక్షల కుటుంబాలకు ఇచ్చిన హామీలను అమలు చేసి నిరూపించుకుందన్నారు. అంతేగాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ ద్వారా 16,500 టీచర్ ఉద్యోగాల భర్తీని త్వరలో చేపడుతోందని పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వంలో తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్షన్ రద్దు చేసిన విషయాన్ని మాజీ మంత్రి గుర్తు చేశారు. అంతే కాకుండా ఏడాదికి మూడు సిలిండర్లను ఉచితంగా అందిస్తోందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా కూటమి ప్రభుత్వం నెరవేర్చి మాట నిలుపుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. అనంతరం కొత్తచెరువు మండల కేంద్రంలోని ధర్మవరం రోడ్డులో లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో జరిగిన తలమర్ల వివాహ మహోత్సవానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారికి మాజీ మంత్రి చేతుల మీదుగా నూతన వస్త్రాలను బహుకరించారు. కొత్తచెరువు మండలంలోని పాత దేవరపల్లిలో చెన్నకేశవస్వామి ఆలయంలో జరిగిన శ్యామపురం వివాహ మహోత్సవానికి మాజీ మంత్రి హాజరయ్యారు వరుడు యశ్వంత్ వధువు శ్రావణీలను ఆశీర్వదించి వారికి వస్త్రాలు అందజేశారు.అక్కడినుండి పుట్టపర్తి మండలం వీడుపల్లి అభయాంజనేయ స్వామి కళ్యాణ మండపంలో జరిగిన మేడా వారి వివాహ మహోత్సవానికి మాజీ మంత్రి హాజరయ్యారు నాగ సాయి వర్ధిని మణికంఠ వివాహానికి హాజరై నూతన వధూవరులను మాజీమంత్రి ఆశీర్వదించారు వారికి నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కూటమి పార్టీల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంచి చేసే టీడీపీకూటమి ప్రభుత్వాన్ని ఆదరించండి

◆ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రగతి పథంలో ముందడుగు ◆ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**అనంత పురం మే 18 నవభూమి :**ప్రజలకు మంచి చేస్తున్న టిడిపికూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మండలం అమగొండ పాల్యంలో ఆదివారం జరిగిన గంగమ్మ జాతరకు హాజరైన సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులతో రాష్ట్రం ప్రగతి పథంలో ముందడుగు వేస్తోందని అన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ ప్రజలకు ఒకవైపు సంక్షేమ పథకాలు,మరో వైపు అభివృద్ధి పనులు సాగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రానికి ప్రధాన రాజధాని అమరావతి ,పోలవరం నిర్మాణం తో దేశంలో అత్యుత్తమ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అవతరిస్తుందని పేర్కొన్నారు. అంతకు ముందు పుట్టపర్తి మండలం బీడు పల్లి అభయాంజనేయ స్వామి దేవాలయం లో జరిగిన మేడా వారి వివాహ మహోత్సవానికి మాజీ మంత్రి హాజరై నూతన వధూవరులు సాయివర్ధిని వెడ్స్ మణికంఠలను ఆశీర్వదించారు. మాజీ మంత్రి తోపాటు పుట్టపర్తి మండల కన్వీనర్ విజయ్ కుమార్ టిడిపి సీనియర్ నాయకులు శ్రీరామ్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి ,సర్పంచ్ శ్రీనివాసులు ,నాగరాజు, పుల్లప్ప ,కృష్ణ ,కేశవ ,సూరి, స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.అక్కడి నుంచి ఆమడ గూరు మండలం పూలకుంట్లపల్లి లో మృతి చెందిన టీడీపీ కార్యకర్త హైదర్ వలీ 40 రోజుల దిన కర్మ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై ఆ కుటుంబాన్ని పరామర్శించారు. హైదర్ వలీ మృతి ఆ కుటుంబానికే కాకుండా టీడీపీకి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన మృతి అత్యంత బాధాకరమని ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అన్ని విధాలుగా ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టార్గెట్ రూ.175 కోట్లు

**భీమవరం-నవభూమి :**ప్రైవేటు మద్యం పాలసీలో లైసెన్స్‌దారులకు ఎక్సైజ్ శాఖ లక్ష్యాలను నిర్దేశిస్తోంది. ఈ నెలలో జిల్లాలో రూ.175 కోట్ల అమ్మకాలు సాగించాలని స్పష్టం చేసింది. మద్యం షాపులు, బార్ లైసెన్స్ దారులు ఈ నెల 31 నాటికి లక్ష్యాన్ని పూర్తి చేయాలి. ఇదే నెలలో లైసెన్స్ రుసుము చెల్లించాలి. ఒకేసారి రెండు దెబ్బలు. అప్పుల కోసం లైసెన్స్‌దారులు పరు గులు పెడుతున్నారు. గతంలో మద్యం షాపు యజ మానులంటే మార్కెట్‌లో అప్పు పుట్టేది. ఇప్పుడు మార్కెట్‌లో అప్పు దొరకడం లేదు. లక్ష్యానికి మించి మద్యం కేసులు కొనుగోలు చేయాల్సి రావడంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. జిల్లాలో ప్రతి నెలా రూ.120 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరు గుతున్నాయి. గతంలో అమ్మకాలు సాగించిన నాసి రకం మద్యానికి స్వస్తి పలికారు. బ్రాండెడ్ రకాలే అందుబాటులోకి వచ్చాయి. అక్రమమార్గంలో దిగు మతి చేసి విక్రయించే విధానానికి చెక్ పడింది. బ్రాండెడ్ రకాల పేరుతో తయారు చేస్తూ జిల్లాకు దిగుమతి చేస్తున్న నకిలీ మద్యం రాకెట్‌ను ఎక్సైజ్ శాఖ కుప్పకూల్చింది. నిందితులను అరెస్ట్ చేశారు. ఇలా ఎక్కడికక్కడ కట్టడి చేయడంతో జిల్లాలో మ ద్యం అమ్మకాలు పెరిగాయి. గతంలో రూ.3 కోట్లు టర్నోవర్ సాధించేవారు. ఇప్పుడది రూ.4 కోట్లకు చేరింది. నెలకు రూ.120 కోట్ల మేర అమ్మకాలు సాగి స్తున్నారు. అయితే మేలో రూ.175 కోట్లు లక్ష్యాన్ని సాధించాలని ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు మౌఖిక ఆదేశాలు జారీచేశారు. దీంతో లైసెన్స్‌దారులు మల్లగుల్లాలు పడుతున్నారు. లక్ష్యానికి మించి కొనుగోలు చేసేందుకు ఆపసోపాలు పడుతున్నారు.బార్‌ల కొత్త ఎత్తుగడమద్యం షాపుల్లో నాణ్యమైన బ్రాండ్‌లు లభ్యం కావడంతో బార్‌లలో వినియోగం పడిపోయింది. అధిక ధరలకు బార్‌లలో మద్యం విక్రయిస్తారు. కానీ మద్యం షాపుల్లో ఎంఆర్‌పీ ధరకంటే తక్కువకు సరఫరా చేస్తుండడంతో బార్‌ల వైపు ఎవరూ పెద్దగా చూడడం లేదు. వైసీపీ హయాంలో ప్రభుత్వషాపుల్లో నాసిరకం ఉండేది. బార్‌లలోనే బ్రాండ్‌లు దొరికేవి. దాంతో మద్యపానప్రియులు బార్‌లకు ఎగబడేవారు. అప్పట్లో బార్‌ల వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా ఉండేది. ( పస్తుతం ప్రైవేటు షాపుల్లోనూ బ్రాండెడ్ రకాలు దొరకుతున్నాయి.

## మూడోసారి మండల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మిల్లు బాబుకు శుభాకాంక్షలు తెలిపిన పలువురు



**దెందులూరు మే 18 నవభూమి :**వైసీపీ చేసిన ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం చేసి దెందులూరు నియోజకవర్గంలో దెందులూరు మండలంలో తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి జనసేన టిడిపి బిజెపి నాయకులను సమన్వయం చేసుకొని పార్టీ బలోపేతానికి పార్టీ అధికారంలో రావడానికి బాగా పనిచేసిన గోపన్నపాలెం గ్రామ మాజీ సర్పంచ్ , దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా మూడోసారి బాధితులు చేపట్టిన మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు సేవలు పనితనం పార్టీ నాయకులు కార్యకర్తలు మరచిపోలేరని గోపన్నపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతా సుబ్బారావు, సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు చమ్మలమూడి రాము, టిడిపి సీనియర్ నాయకులు మారగాని సత్యనారాయణ, యువనేత బొర్రా చందు, మాజీ ఎంపీటీసీ క్వాలిటీ భవానీ ప్రసాద్, టిడిపి యువ నేతలు ఏనుగు కేబుల్ శీను బజారు గణేషు, పూజారి శ్రీనివాసరావు, జనసేన నాయకులు కొండేటి హనుమంతు తోట రామకృష్ణ తో పాటు పలువురు మాగంటి నారాయణ ప్రతెలిపారు.బొకేనా అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.దెందులూరు మండల%శీ% పార్టీ అధ్యక్షులు గా ఎనికైనా మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు శుభాకాంక్షలు తెలియజేసిన మసీదుపాడు గ్రామస్తులు, మరియు నీటి సంఘం అధ్యక్షులు చమళ్లమూడి రాము, వేగవరం కొత్తపల్లి మసీదుపాడు గోపన్నపాలెం పంచాయతీలోని గ్రామస్తులు ప్రజలు మిల్లు బాబుకు శు భాకాంక్షలు తెలిపారు.

## బీసీ ఆదరణ పనిముట్లపై కొవ్వలిలో టిడిపి మండల అధ్యక్షుడు మిల్లు బాబు పార్టీ నాయకులతో విచారణ





**దెందులూరు మే 18 నవభూమి :**తెలుగుదేశం పార్టీ పుట్టిందే బీసీల అభివృద్ధి సంక్షేమం కోసం అని వారి సంక్షేమం కోసం కులవృత్తులను అభివృద్ధిలో తీసుకువచ్చేందుకు గత టిడిపి ప్రభుత్వం ఆదరణ పథకం కింద పనిముట్లు అందజేసిందని వాటిని వైసిపి ప్రభుత్వం లబ్ధిదారులకు సక్రమంగా అందించకుండా అక్రమాలకు పాల్పడిందని దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు అన్నారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఆదేశాలతో పలు గ్రామాల్లో ఆదరణ బీసీల పనిముట్ల వివరాలను లబ్ధిదారులకు అందాయా లేదా అనేదానిపై కొవ్వలి గ్రామంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు విచారణ నిర్వహించారు.దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలో 2014 నుండీ 2019 లో టీడీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆదరణ పథకం లో భాగంగా సైకిల్స్, వాషింగ్ మెషిన్లు మరియు వివిధ వస్తువులు వెరిఫికేషన్ గురించి కొవ్వలి నాయకులు వెలమటి అనిల్ , యూత్ రామకృష్ణ ,నాయకులు తో మాట్లాడుతున్న దెందులూరు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లుబాబు పలువురు నాయకులతో విచారణ నిర్వహించారు.

## కొవ్వలి గ్రామ టిడిపి అధ్యక్షుడు చిన్నారావు కుమార్తె వివాహానికి హాజరైన ఎమ్మెల్యే చింతమనేని

**దెందులూరు మే 18 నవభూమి :**మనిషి జీవితంలో అత్యంత కీలకమైనది వివాహమని వివాహ వ్యవస్థ బలోపేతానికి కుటుంబ వ్యవస్థ ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మరింత బలోపేతం చేయవలసిన అవసరం సభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. ఆదివారం దెందులూరు మండలం కొవలి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులు బగాది చిన్నారావు కుమార్తె వివాహానికి దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ హాజరై కుమార్తెను ఆశీర్వదించారు.కొవ్వలి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ బగాది చిన్నారావు కుమార్తె వివాహానికి హాజరైన దెందులూరు శాసనసభ్యులు శ్రీ చింతమనేని ప్రభాకర్ వధూవరులను ఆశీర్వదించి చిరుకానుకను నూతన దంపతులకు ఎమ్మెల్యే చింతమనేని స్థానిక నాయకులు కసుకుర్తి రామకృష్ణ, వెలమాటి అనిల్, గోదావరి డిసి చైర్మన్ వేలమాటి రాంబాబు, గ్రంథ పాలకుడు గొల్లపూడి వెంకటేశ్వరరావు తదితర నాయకులతో కలిసి చింతమనేని వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.



## దుక్కులతో సాగుకు సన్నద్ధం



**రాజుపాలెం-నవభూమి** :ఖరీఫ్ సీజన త్వరలో ప్రారంభం కానుండడంతో రైతన్నలు దుక్కులు దున్ని పొలాలను సాగుకు సన్నద్ధం చేస్తున్నారు. ఒక పక్క వేసవి ఎండలు మండుతుండగా మరో పక్క అరకొరగా అకాల వర్షాలు అక్కడక్కడ పడుతుండడంతో దుక్కు లు మొదలుపెట్టారు. జూన మొదటి వారం నుంచి జూలై వరకు పంట పొలాలను చదను చేసుకోవడం ద్వారా పంటలకు అనుకూలంగా ఉంటుందని రైతులు తెలుపుతున్నారు. ముం దుగా వేసవి దుక్కులు దున్నడం ద్వారా పంట పొలాల్లో చీడపీడలు కూడా గుడ్లు పెట్టుకునే వాటిని నాశనం చేయడంతో పాటు వేసవి దుక్కులు పంట పొలాలకు బలం చేకూరుస్తుం ది. గ్రామాల్లో ఉన్న పశువుల పేడ పంట పొలా లకు తోలుకుని రైతులు వాటిని చల్లుకుంటూ సన్నద్ధమవుతున్నారు. మరింత వర్షాలు పడితే ఈ పనులు ముమ్మరంగా సాగే విధంగా రైతు లు నడుంబిగిస్తున్నారు. గత వారంలో పడ్డ వర్షానికి పంట పొలాల్లో దుక్కులు వస్తుండడం తో ట్రాక్టర్లు, ఎద్దుల ద్వారా తమ పొలాలను దున్నుకునేందుకు సిద్ధమవుతున్నారు. గత ఏడా ది పత్తి పంట సరైన గిట్టుబాటు ధర లేక పోవ డంతో పాటు వాతావరణం అనుకూలించక పం టను పూర్తిగా వదిలేసిన రైతన్నలు ఈ ఏడాది రుతు పవనాలు ముందే వస్తుండడంతో పత్తి పంట సాగు చేసుకునేందుకు రైతన్నలు ఆసక్తి కనపరుస్తున్నారు. సకాలంలో వర్షాలు పడితే ఎక్కువ శాతం మినుము, పత్తి, కంది సాగు చేసుకునేందుకు రైతన్నలు సిద్ధమవుతున్నారు.

## 19న కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



**అనంతపురం, మే 18 . నవభూమి** :ఈనెల 19వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నంగవరం గ్రామ దేవతకు సారి సమర్పణ






**ఉప్పలగుప్తం (నవభూమి)** :ఉప్పలగుప్తం మండలంనంగవరం గ్రామదేవత శ్రీ శ్రీ మల్లమ్మ తల్లి అమ్మవారికి నంగవరం మాజీ మనసబు గుర్లి%శీ%క సూర్యనారాయణమూర్తి, సోమలమ్మ దంపతులు కుటుంబ సభ్యులు చే సారే సమర్పణ జరిగింది 108 కేజీలు స్వీట్, పసుపు, కుంకుమ, పువ్వులు, గాజులు చలివిడి సమర్పించినారు ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా మేళతాళాలతో, భాజా భజంత్రీలతో, డప్పులతో కొమ్ము బూరలు,అత్యంత వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిబు గారి కుటుంబీకులు , నారాయణస్వామి,మల్లికార్జున సాయిరాం, నరసింహారావు సూర్యనారాయణమూర్తి, సాయి సురేష్, పోలిశెట్టి సత్య కీర్తి, జిన్నూరిభ్రమరాంబ, మట్ట లక్ష్మి, నిమ్మకాయల అమ్మాజీ, గోదశ శిరీష, రవణ%శీ% మాధవి, యర్ర%శీ%శెట్టి అనూష, వర్రే భవాని, నిమ్మకాయల స్వాతి మొదలగు మున్సిబు గారి కుటుంబీకులు మరియు గ్రామ పెద్దలు గుర్లింక బుల్లి రాజా, గుర్లింకవెంకన్న బాబు, గుర్లింక వీరన్న, గుర్లింక చంటి,గుర్లింకతాతారావు, కామిరెడ్డి నారాయణ రావు, గుర్లింక యేసు రాజు, మందపల్లి వీరబాబు, పోలిశెట్టి గుబ్బయ్య నాయుడు, అడబాల గోవింద్,దొడ్డిపట్ల దుర్గారావు, దొడ్డిపట్ల వీర సాయి,సఖిలే సురేష్, పినిపే బాబాలు,అయినాపురపు అప్పారావు, శీలం నాని, పాల్గొన్నారు ఆలయ ప్రధాన అర్చకులు తాతపూడి సాయిరాం గారు వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు చేసినారు, గుర్లింక మల్లికార్జున సాయిరాం, నాగమణి దంపతులచే భారీ అన్నసమారాధన జరిగింది ఈ కార్యక్రమం లో అత్యధికముగా భక్తులు పాల్గొన్నారు.

## తిరంగా యాత్రలో పాల్గొన్న ఏలూరు ఎంపీ మహేష్ యాదవ్ దెందులూరు ఎమ్మెల్యే మండల టిడిపి అధ్యక్షుడు

### తిరంగా యాత్రలో పాల్గొన్న బిజెపి జనసేన టిడిపి నాయకులు అధికారులు




**దెందులూరు మే 18 నవభూమి** :దేశం కోసం భారతదేశ జవాన్లు చేసిన తెగువ త్యాగం సమయస్ఫూర్తి ఆదర్శనీయమని అభినందనీయమని వీర మరణం పొందిన జవాన్లకు మనస్ఫూర్తిగా నివాళులర్పిస్తున్నామని ఏలూరు ఎంపీ పూట్టా మహేష్ కుమార్ యాదవ్, దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. ఆదివారం నియోజకవర్గ ముఖ్య కేంద్రమైన దెందులూరు గ్రామంలోని నాలుగు కూడల్లోని ఆదివారం సాయంత్రం దెందులూరు గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు జరిగిన ఆపరేషన్ సిందూర్ తిరంగా ర్యాలీలో ఏలూరు ఎంపీ పూట్టా మహేష్ కుమార్ యాదవ్ ,దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ , ఏలూరు భాజపా జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్ ముఖ్య అతిథిలుగా పాల్గొని కూటమి నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామ సీత, దెందులూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని బాబు, ప్రగతి విద్యా సంస్థల అధినేత మోటపర్తి రాజాబాబు, క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి, బొడ్డేటి మోహన్ బాబు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఇప్పిలి వెంకటేశ్వరరావు యాదవ్, ఏపీ యాదవ్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు నున్న లక్ష్మణ్ బాబు , దెందులూరు గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ, పెరుగు గూడెం గ్రామ మాజీ సర్పంచ్ యలమర్తి హేమ శ్రీనివాస్, టిడిపి సీనియర్ నేతలు తాత సత్యనారాయణ, బొప్పన సుధా, భాజపా మండల అధ్యక్షులు చీకటి లక్ష్మీ ప్రసన్న, భాజపా సీనియర్ నాయకులు మండూరి బుజ్జి గోపాల్ నాలుగు మండలాల టిడిపి జనసేన భాజపా నాయకులు పాల్గొన్నారు.

### హోరెత్తిన వందేమాతర నినాదంతో

# భారీగా సాగిన తిరంగ ర్యాలీ

◆ పాల్గొన్న ఏలూరు ఎంపీ శ్రీ పుట్టా మహేష్ యాదవ్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సహా పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు , అధికారులు , ప్రజలు




**దెందులూరు మే 18 నవభూమి** :ఆపరేషన్ సింధూర్ లో భాగం అయిన భారత త్రివిధ దళాలకు అభినందనలు అర్పిస్తూ ఆదివారం సాయంత్రం దెందులూరు లో 140 అడుగుల జాతీయ పతాకంతో భారీగా జరిగిన తిరంగా ర్యాలీ భారత సైన్యంలో సేవలు అందించిన మాజీ ఆర్మీ అధికారులను ఘనంగా సన్మానించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ఈ సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ యాదవ్ మాట్లాడుతూ పెహల్గాం ఘటన ఎంతగానో దేశ ప్రజలను బాధపెట్టిందని తెలిపారు. గతంలో ఫ్లైట్ హైజాక్ సహా ఎన్నో టెర్రరిస్టు దాడులను భారత దేశం ఎదుర్కొందని, ఈసారి జరిపిన ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత శక్తి సామర్థ్యాలు సైతం ప్రపంచ దేశాలకు తెలిసి వచ్చేలా జరిగిందని అన్నారు. ఆపరేషన్ సింధూర్ లో భాగంగా కేవలం పాకిస్థాన్ లోని టెర్రరిస్టు స్థావరాలు పై మాత్రమే భారత సైన్యం దాడులు చేసిందని, పాకిస్తాన్లోని సామాన్య పౌరులను ఎక్కడా లక్ష్యంగా చేసుకుని దాడులు జరపలేదని, పాక్ దాడుల నుంచి భారత సైన్యం భారత పౌరులకు పూర్తి రక్షణ అందించిందని, అందుకు సంఘీభావం గానే రిటైర్డ్ ఆర్మీ అధికారులును కూడా ఘనంగా సన్మానించి వారికి అభినందనలు తెలపడం జరిగిందని, ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ యాదవ్ గారు తెలిపారు..ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు మాట్లాడుతూ పెహల్గాం లో టెర్రరిస్టులు చేసిన ఘాతుకాన్నీ కేంద్రంలోని ప్రభుత్వం సీరియస్ గా తీసుకునీ, ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్తాన్ లోని 9 టెర్రరిస్టు స్థావరాలపై భారత వాయుసేన దాడి చేస్తే... పాకిస్తాన్ మన దేశ సామాన్య పౌరులే లక్ష్యంగా డ్రోన్ దాడులకు కాల్పులకు తెగబడింది. కానీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి సారధ్యంలో మన భారత రక్షణ వ్యవస్థ పాక్ దాడులను సమర్ధవంతంగా తిప్పి కొట్టాయి.. అంతే కాకుండా మన భారత వాయుసేన పాక్ లోని వైమానిక స్థావరాలను విజయవంతంగా ధ్వంసం చేసిందనీ ఎమ్మెల్యే చింతమనేని తెలిపారు.. ఒకవైపు మన దేశ పౌరులకు రక్షణ కల్పిస్తూ మరోవైపు శత్రుదేశం పై భారత రక్షణ వ్యవస్థ విజయవంతంగా దాడులు చేసిన నేపథ్యంలో మన భారత సైన్యానికి, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వానికి సంఘీ భావంగా ఈరోజు దెందులూరు నియోజక వర్గంలోనీ కూటమి పార్టీల ఆధ్వర్యంలో దెందులూరులో తిరంగా ర్యాలీ చేపట్టడం జరిగిందినీ అన్నారు. ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో భారత్ ఒక శక్తివంతమైన దేశంగా రూపొందుతుందనీ , దేశ సమగ్రత కోసం, రక్షణ కోసం ప్రధాని మోదీ గారు తీసుకునే ప్రతి నిర్ణయాలకు యావత్ దేశం మొత్తం ఈరోజు మద్దతుగా నిలుస్తుంది. ఈ సందర్భంగా పాక్ జరిపిన దాడుల్లో వీర మరణం పొందిన మన భారత జవాన్లకు నివాళి అర్పిస్తున్నాం అని, అదేవిధంగా భారత త్రివిధ దళాలలో తమ సేవలు అందించిన మాజీ ఆర్మీ ఉద్యోగులను, సిబ్బందిని కూడా ఈ సందర్భంగా దెందులూరు లో ఘనంగా సత్కరించి వారికి అభినందనలు తెలపడం జరిగిందని, దేశ సమైక్య స్ఫూర్తిని , సమగ్రతను దెబ్బతీసే ఏ అంశాలను కూడా అటు కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమీ ప్రభుత్వం ఉపేక్షించదని, దేశం కోసం, రాష్ట్రం కోసం సర్వకాల సర్వావస్థల యందు ఎలాంటి సేవకైనా కూటమి పార్టీల తరపున తామంతా సిద్ధంగా ఉన్నామని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ . తెలియజేశారులిఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది , ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భాజపా జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ కిషోర్, మండల టిడిపి అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు మోత్కూరు నాని బాబు బొడ్డేటి మోహన్ బాబు గారపాటి కొండయ్య చౌదరి ఇప్పిలి వెంకటేశ్వర యాదవ్ డాక్టర్ పసుమర్తి మధుబాబు యలమర్తి శీను బాబు. మోటపర్తి రాజా నాలుగు మండలాల భాజపా నాయకులు టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### కన్నుల పండుగల జరిగిన

# జనసేన జెండా దిమ్మ ఆవిష్కరణ

◆ విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన..

◆ గుంటూరు జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు..






**బాపట్ల - నవభూమి** : రామబాణం లా సాగుతున్న జనసేన పార్టీ ఎటు చూసినా క్రమశిక్షణ శ్రీరాముని ఆశయాలను ఉనికిపుచ్చుకొని రాజ్యం కోసం గాని పదవుల కోసం కానీ ఆరాటం లేని మహోన్నత వ్యక్తి సిద్ధాంతాలు వచ్చి బాపట్ల పట్టణంలో జనసేన నాయకులు విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ జెండా దిమ్మెలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు విచ్చేశారు.. తొలుత గుంటూరు ఫ్లైఓవర్ దగ్గర నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. బాపట్ల పురవీధులన్నీ జనసేన నినాదంతో మారుమోగాయి. జై జనసేన జై పవన్ కళ్యాణ్ అనే నినాదాలతో వాడలన్నీ దద్దరిల్లాయి.. బాపట్ల పట్టణంలో 8 జనసేన జెండా ఉమ్మడి జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, విన్నకోట సురేష్ జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు...ఈ సందర్భంగా గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బీ పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అనే నినాదంతో పవన్ కళ్యాణ్ పోరాట యోధుడు గా నిలిచి 21చోట్ల జనసేన పార్టీని అఖండ మెజార్టీతో గెలిచారని ప్రతి నాయకున్ని గెలిపించుకోవడంలో అయిన కృషి పట్టుదల త్యాగం ఎన్నో అంతర్యాలను అధిగమించి గొప్ప నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది పవన్ కళ్యాణ్ నే. ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తూ తన జీవితాన్ని ప్రజా జీవితం కొరకు అంకితం చేశారని ఆయన అన్నారు. అనంతరం అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ మాట్లాడుతూబీ ఈ రోజున నగరంలో ఎగరవేసిన జనసేన జెండాలు పోరాట స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనమని చెప్పారు. పదేళ్లపాటు రాజకీయ రంగంలో పవన్ కళ్యాణ్ విలువలతో నిబద్ధతతో వ్యవహరించారని చెప్పారు. ఒక గొప్ప ఆదర్శాలతో ఆయన రాజకీయాలు చేస్తున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. జనసేన పార్టీని మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల అధ్యక్షుడు గోట్టిపాటి శ్రీకృష్ణ, బాపట్ల నియోజకవర్గ జనసైనికులు కారుమూరి అంజేనేష్, పసుపులేటి మహేష్, విష్ణుమొలకల చంద్రమోహన్, పడమటి ధర్మారావు, కామిశెట్టి సాయిబాబు, కోకి రాజశేఖర్ రెడ్డి, సంగీత ఏసోబు, అంకిరెడ్డి అనూష్, దాసరి వినోద్, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# సైనికుల్లో ఆత్మ స్థైర్యం నింపేందుకే తిరంగా యాత్ర

◆ ఆత్మకూరులో ఘనంగా తిరంగా యాత్ర మంత్రి ఆనంద్ రామనారాయణ రెడ్డి




**ఆత్మకూరు నవభూమి మే 18** :ఆపరేషన్ సిందూర్ విజయాన్ని గర్విస్తూ.... భారత సైనికుల పరాక్రమ వీరత్వాన్ని కొనియాడుతూ, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు తిరంగా యాత్ర నిర్వహిస్తున్నట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. దేశం కోసం పోరాడుతున్న సైనికుల్లో దేశభక్తికి ప్రతీకగా.. ఆత్మకూరు చరిత్రలో నిలిచేలా తిరంగా యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తిరంగా యాత్రను ప్రారంభించిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అనంతరం విలేకరులతో మాట్లాడారు.భారతదేశం కోసం ప్రాణాలర్పించిన యుద్ధ వీరుడు మురళీ నాయక్ కు జోహార్లు అర్పించారు.వేలాదిగా తరలివచ్చిన ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలు, యువత, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అధికారులు, యాత్రలో పాల్గొన్నారు.పార్టీలకు అతీతంగా... అందరి జెండా ఒకటే జాతీయ జెండా చేతబట్టి ర్యాలీలో పాల్గొన్నారు. మనమంతా ఒకటే అందరూ భారతీయులనే దేశభక్తి ఉప్పొంగేలా భారత జాతీయ పతాకాన్ని రెపరెపలాడిస్తూ తిరంగా యాత్ర కొనసాగించారు. ప్రతి ఒక్కరూ త్రివర్ణ పతాకాలు చేతబట్టి ముందుకుసాగగా...భారత్ మాతాకీ జై... వందేమాతరం నినాదాలతో ఆత్మకూరు పట్టణం మారు మోగింది.ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం నుంచి సోమశిలరోడ్డు, బిఎస్ఆర్ సెంటర్, బస్టాండు మీదుగా సత్రం సెంటర్ వరకు తిరంగా యాత్ర నిర్వహించారు.ఉగ్రవాదులపై వీరోచితంగా పోరాడిన సైనికులకు యావత్ భారతదేశం అండగా వుంటుందనే భరోసా ఇస్తూ దేశ ఔన్నత్యాన్ని... భారతీయుల ఐక్యమత్యాన్ని చాటుతూ కొనసాగిన తిరంగా యాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గిరినాయుడు, మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, ఆర్డీవో పావని, పలు శాఖల అధికారులు, పట్టణ అధ్యక్షులు చంద్రారెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, వెంకటరమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన వైసిపి సీనియర్ నాయకులు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి



**అనంత పురం మే 18 నవభూమి** :రాప్తాడు మండల కేంద్రంలో వైయస్సార్సీపి సానుభూతిపరులైనటువంటి నారాయణరెడ్డి అతని భార్యని ప్రత్యర్థులు అతి కిరాతకంగా నరకడంతో నారాయణరెడ్డి భార్య ముత్యాలమ్మ అక్కడికక్కడే మృతి చెందినట్లు రాప్తాడు గ్రామస్తులు తెలిపారు. నారాయణరెడ్డి పరిస్థితి విషమంగా ఉండడంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమం కావడంతో ఆయన ఆస్పత్రిలో మృతి చెందారు.విషయం తెలుసుకున్న రాప్తాడు నియోజకవర్గం వై సి పీ సీనియర్ నాయకులు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి రాప్తాడు మండల కేంద్రానికి చేరుకొని నారాయణరెడ్డి, ముత్యాలమ్మ భౌతిక దేహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నారాయణరెడ్డి కుటుంబ సభ్యులను రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరుడు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## మాడుగులలో నేడు మినీ మహానాడు



**మాడుగుల మే 18 నవభూమి** :మాడుగుల : మండలం లోని ఎమ్.కోటపాడు చెరకు కాటా వద్ద నేడు నియోజక వర్గ స్థాయి మినీ మహానాడు నిర్వహించనున్నట్లు నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్య నారాయణమూర్తి ఆదివారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం మినీ మహానాడు కు ముందు అన్ని నియోజక వర్గాల్లో మినీ మహానాడు కార్యక్రమం నిర్వహించి , నాయకులను కార్యకర్తలను చైతన్యవంతం చేయడానికి మినీ మహానాడు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.కావున నియోజక వర్గం లో నాయకులు కార్యకర్తలు ప్రజలు ఈ మినీ మహానాడు కార్యక్రమానికి హాజరయ్యి , తమ సమస్యలను గురించి తెలియజేయాలని ఆయన కోరారు.ముందుగా భారత సైనికులకు సంఘీభావంగా మద్దతు తెలుపుతూ,తిరంగా ర్యాలీ నిర్వహిస్తామని ఆయన చెప్పారు.

## పెద్దింటమ్మ అమ్మవారి కొలుపుల్లో సాంబశివరావు



**బాపట్ల - నవభూమి** : బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం లోని తన సొంత గ్రామమైన నల్లమోతు వారి పాలెం లో జరుగుతున్న గ్రామ దేవత పెద్దింటమ్మ అమ్మవారి కొలుపులు సందర్భంగా మొక్కుబడులు తీర్చుకొని ఆ అమ్మవారి కృపా కటాక్షాలు గ్రామ ప్రజలపైన అదేవిధంగా రాష్ట్ర ప్రజలపైనా మెండుగా ఉండాలని పూజలు నిర్వహించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు.

## అంబేద్కర్ యువజన సంఘం 13 అడుగుల అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ




**తూర్పుగోదావరి-నవభూమి** :తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమల మండలం పానసానిపల్లి గ్రామంలో ఈరోజు 13 అడుగుల నవభారత రాజ్యాంగ నిర్మాత విగ్రహాన్ని డాక్టర్ మెండెం సంతోష్ కుమార్ గారు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి ఆప్కో ఏపీ చైర్మన్ గని వీరాంజనేయులు గారు కనికెల్లి మురళీకృష్ణ గారు డి ఈ ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు నూకపెయ్య కార్తీక్ గారు పానసానపల్లి అంబేద్కర్ యువజన యూత్ వివిధ గ్రామాల నుంచి అంబేద్కర్ సంఘాలు బుద్ధిష్టు పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు.

## మాడుగుల వైస్ ఎంపీపీగా పొలిమేర విజయ లక్ష్మి



**మాడుగుల మే 18 నవభూమి** :మాడుగుల : మండల వైస్ ఎంపీపీ గా మాడుగుల 1 ఎంపీటీసీ పొలిమేర విజయ లక్ష్మి నీ మాడుగుల వైసిపి ఎంపిక చేసింది.ఈ మేరకు మాజీ ఉపముఖ్యమంత్రి బూడి ముతులన యుడు ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో చర్చించి అభ్యర్థిని ఎంపిక చేసినట్లు ఆయన ఆదివారం తెలిపారు.ఇప్పటి వరకు వైస్ ఎంపీపీ గా బాధ్యతలు చేపట్టిన టీవీ రాజారాం ఎంపీపీ గా బాధ్యతలు స్వీకరించడంతో, వైస్ ఎంపీపీ పోస్టు ఖాళీ అయ్యిందని , అందుకనే వైస్ ఎంపీపీ గా పొలిమేర విజయ లక్ష్మి నీ వైస్ ఎంపీపీ అభ్యర్థిగా ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు.

# శరవేగంగా జన్‌మన్ గృహ నిర్మాణాలు

**చింతపల్లి-నవభూమి :** పీఎం జన్‌మన్ గృహ నిర్మాణాలను 2026 మార్చి 31 నాటికి శత శాతం పూర్తి చేస్తామని జిల్లా గృహ నిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ బి.బాబు నాయక్ తెలిపారు. శనివారం మండలంలోని తమ్మంగుల పంచాయతీ వర్తనపల్లి గ్రామంలో పక్కా గృహాల లబ్ధిదారులతో గ్రౌండింగ్ మేళా నిర్వహించారు. గ్రామంలో 40 మంది గిరిజనుల గృహ నిర్మాణాలకు భూమి పూజ చేసి మార్కింగ్ ఇచ్చారు. లబ్ధిదారులు ఇంజనీరింగ్ అధికారులు ఇచ్చిన మార్కింగ్ ఆధారంగా పునాదులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణాలకు నిధుల కొరత లేదని, లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు నగదు చెల్లిస్తున్నామని చెప్పారు. 2023-24, 2024-25 వార్షిక సంవత్సరానికి సంబంధించి పీఎం జన్‌మన్ పథకంలో జిల్లా వ్యాప్తంగా 38,801 పక్కా గృహాలు మంజూరు చేసినట్టు తెలిపారు. ఇప్పటి వరకు 27,014 పక్కా గృహాలను లబ్ధిదారులు నిర్మించుకున్నారన్నారు. మిగతా 11,787 పక్కా గృహాలను నిర్మించుకోవాల్సి వుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక హౌసింగ్ ఏఈ రమణబాబు, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజారావు, సర్పంచ్ సలిమితి లక్ష్మయ్య, ఉప సర్పంచ్ మల్లేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు అప్పారావు, పీసా కమిటీ సభ్యులు భాస్కరరావు, కూటమి నాయకులు భీమన్న, బుజ్జిబాబు, త్రినాథ్, భాస్కరావు, చిట్టిబాబు పాల్గొన్నారు.



# మాడుగుల కోర్టును సందర్శించిన జిల్లా జడ్జి



**మాడుగుల మే 18 నవభూమి :**మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో ఉన్న కోర్టును జిల్లా జడ్జి చిన్నం శెట్టి రాజు శనివారం సాయంత్రం సందర్శించారు.ఈ సందర్భంగా మాడుగుల కోర్టు జడ్జి లావణ్య బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మారూపిల్ల ఎల్లారావు మిగిలిన న్యాయవాదులు జడ్జి కి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కోర్టు పరిసరాలను సందర్శించి , అనంతరం స్థానిక జడ్జి లావణ్య తో సమీక్ష నిర్వహించారు.కోర్టు భవనాలు గురించి , తదుపరి బార్ అసోసియేషన్ గురించి జిల్లా జడ్జి కి వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆయన కు ఘనంగా శాలువాతో సత్కరించి మోద కొండమ్మ అమ్మవారి మెమెంటో నీ అందజేశారు.ఈ కార్యక్రమం లో న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# కురువలు రాజకీయంగా చైతన్యవంతులు కావాలి

**రాజకీయాలకు అతీతంగా కురువలు ఐక్యమత్యంగా ఉండాలి:**

**కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు**





**ఎమ్మిగనూరు,మే 18 (నవభూమి ):**కురువ కులస్తులకు ఎస్సీ సర్టిఫికెట్లు మంజూరు చేయించేందుకు కృషి చేస్తున్నట్లు కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు తెలిపారు.ఎమ్మిగనూరు మండలంలోని దైవందిన్నె గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన భక్త కనకదాసు విగ్రహానికి ఆయన ప్రత్యేక పూజలు చేశారు.. ఈ సందర్భంగా ఎం.పి నాగరాజు మాట్లాడుతూ అన్ని కులాల వారు ఆధరించడంతోనే లక్షా పై చిలుకు ఓట్ల మెజార్టీతో ఎం.పి గా గెలుపొందానన్నారు. కురువలు రాజకీయంగా చైతన్యవంతులు కావాలని , రానున్న ప్రతి ఎన్నికల్లో పోటీ చేసేందుకు ముందుకు రావాలన్నారు.రాజకీయాలకు అతీతంగా కురవలందరు కలసికట్టుగా ఐక్యమత్యంగా ఉండాలన్నారు. ప్రతి గ్రామంలో భక్త కనకదాసు విగ్రహం ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఇక ఏ సమస్య ఉన్నా తన వద్దకు వస్తే, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని కర్నూలు ఎం.పి భరోసా ఇచ్చారు.. అంతకుముందు గ్రామానికి చేరుకున్న ఎం.పి నాగరాజు కు టీడీపీ శ్రేణులు, కురువ సంఘం నాయకులు , గ్రామస్థులు భారీగా స్వాగతం పలికారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్లు రామకృష్ణ, వెంకట రాముడు, గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు కురువ సంఘం నాయకులు మద్దిలేటి,పాల్గొన్నారు.

# అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్లను కండక్టర్లను ప్రశంసించిన డిపో మేనేజర్



**బాపట్ల - నవభూమి :** అత్యధిక ఇంధనము పొదుపు చేసిన డ్రైవర్లకు, అత్యధిక ఆదాయము తెచ్చిన కండక్టర్లు లకి డిపో మేనేజర్ పి.శ్రీమన్నారాయణ ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ ఏర్పాటు చేసి క్యాష్ అవార్డు ను అందజేసినారు.అనంతరం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమమును బస్ డిపో నందు నిర్వహించి డిపో సిబ్బంది చే డిపో మేనేజర్ స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.?ఈ కార్యక్రమానికి డిపో యూనియన్ నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాడుగులలో తిరంగ ర్యాలీ నిర్వహణ

**మాడుగుల మే 18 నవభూమి :**మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో శనివారం సాయంత్రం బీజేపీ ఆధ్వర్యం లో సింధుర్ ఆపరేషన్ విజయవంతమైన నేపథ్యం లో తీరంగ యాత్ర ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్ద జాతీయ పతాకాన్ని గ్రామ పుర వీధుల్లో చేత పట్టుకొని ర్యాలీ చేశారు.పార్టీ కార్యకర్తలు నాయకులు యువకులు ఉగ్రవాదులకు , పాకిస్థాన్ కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ జాతీయ పతాకాన్ని ఊరేగించారు.అనంతరం బస్టాండ్ ఆవరణలో సమావేశం నిర్వహించి జై భారత్ జై జవాన్ అంటూ నినాదాలు చేశారు.



## పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన

# ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

◆ అందజేసిన మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మోద్దిన్



**అనంతపురం మే 18 నవభూమి :**అనంతపురం జిల్లా, శ్రీ సత్యసాయి జిల్లాలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కటిక జయరామ ఆధ్వర్యంలో ఈరోజు ఎన్జీ వో హెూం నందు విద్యార్థులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డిటి చైర్మన్ తిప్పేస్వామి గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు శ్రీ గౌస్ మోదిన్ యస్.టి.అసిస్టెంట్ కమిషనర్ సుబ్బరాయుడు , మాజీ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు ,ప్రకాష్ బాబు హాజరై ముందుగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిరాయతీ గౌస్ మోద్దిన్ విద్యార్థులను, వారి తల్లితండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంతటి పెద్ద కార్యక్రమాన్ని ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు నిర్వహించడం గర్వంగా ఉందని తెలిపారు. విద్యార్థుల యొక్క ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడం మంచి పరిణామంఅని సంఘాన్ని అభినందించారు. రాష్ట్రంలో పేదలకు విద్యను అందించేందుకు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గురుకుల పాఠశాల ఏర్పాటుకు ఎనలేని కృషి చేశారన్నారు అందువల్ల నేడు యస్ సి. యస్.టి. బి సి, మైనారిటీలు విద్యలో అభివృద్ధి చెందారని అన్నారు. ఉద్యోగులందరూ కలసి సమాజంలో పేద విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం మంచిది అన్నారు. ఆర్డిటి తిప్పేస్వామి, ప్రకాష్ బాబు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కార్యక్రమం నిర్వహించడం మంచి పరిణామం అన్నారు. వ్యవస్థాపక అధ్యక్షుడు కటిక జయరాం మాట్లాడుతూ పే బ్యాక్ టు ద సోసిటీ ద్వారా ఎక్కువ మంది యస్ సి, యస్ టి విద్యార్థులకు ఒక్కొక్కరికి ప్రైజ్ మనీ శాలువా ప్రశంసా పత్రాలను షీల్డ్ యిచ్చి ప్రోత్సహించామన్నారు ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం కావడానికి ప్రతి ఒక్కరి సహకారం ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజా రమేష్ ఉపాధ్యక్షులు శాంతి ముని హృషికేష్, కోశాధికారి లక్ష్మీనారాయణ, ప్రచార కార్యదర్శి అంజనేయులు, కేశవయ్య, మనోహర, నరసింహులు, శాంతి స్వరూప్, పుల్లయ్య, రామంజినమ్మ,విజయకుమార్, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

◆ 553 మందికి వైద్య పరీక్షలు ◆ నిరంతర ప్రజా సేవకుడు ఎమ్మెల్యే ఏలూరి ◆ సభలో పలువురు వక్తల కంటి బాధితులు





**పర్చూరు, మే 18 (నవభూమి ):**పర్చూరు నియోజకవర్గంలోని చెరుకూరులో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్, ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఈ శిబిరం ఏర్పాటు చేశారు.ఉదయం 8 గంటల నుంచే పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో శిబిరం సందడిగా మారింది. ఎమ్మెల్యే ఏలూరి తొలుత స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి, ఏలూరి నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రాజకీయాలకు అతీతంగా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ఉచితంగా అందిస్తూ ఆయన ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. నియోజకవర్గ ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ ప్రతి నెలా వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని వక్తలు



పేర్కొన్నారు.శిబిరానికి వచ్చిన 553 మందికి వైద్యులు పరీక్షలు నిర్వహించగా, వారిలో 158 మందికి తదుపరి చికిత్సల కోసం సిఫార్సు చేశారు. శిబిరంలో పాల్గొన్న వారందరికీ మజ్జిగ, మంచినీరు, బిస్కెట్ ప్యాకెట్లు అందించడంతో పాటు భోజన ఏర్పాట్లు కూడా చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు షేక్ శంషుద్దీన్, రాష్ట్ర కార్యదర్శి దాసరి ఉషారాణి, కారుమంచి కృష్ణ, సీనియర్ నాయకులు షేక్ జమాలుద్దీన్, పాలేటి కోటేశ్వరరావు, రామకృష్ణ నాయకులు మానం హరిబాబు, మక్కెన శేఖర్ బాబు, సాంబయ్య, ఫ్యాక్టరీ శ్రీనివాసరావు, ఆకుల శ్రీనివాసరావు, అప్పలనే నరేంద్ర, నాగరాజు, శంకర్రావు, ఆదినారాయణ, వెంకటసుబ్బయ్య, దాస్, భుట్టో తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో తిరంగా ర్యాలీలు కొనసాగుతున్నాయి

**గుంటూరు-నవభూమి :**ఏపీలో తిరంగా ర్యాలీలు కొనసాగుతున్నాయి. గుంటూరులో ఆపరేషన్ సిందూర్ సైనికులకు మద్దతుగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్సీ ఆలపాటి రాజా, ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, రామాంజనేయులు, ఏపీఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ ర్యాలీకి భారీగా ప్రజలు హాజరయ్యారు. జాతీయ జెండాలతో నగరవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పహల్గాంలో ఉగ్రవాదుల దాడి అత్యంత దుర్మార్గమన్నారు.ఆపరేషన్ సింధూర్‌తో ఉగ్రవాదులను అంతం చేశామని తెలిపారు. ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న సైన్యానికి హాట్సాఫ్ తెలియజేశారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మురళీనాయక్ త్యాగాన్ని దేశ ప్రజలు మర్చిపోరన్నారు. ఎన్డీఏ ప్రభుత్వానికి దేశ రక్షణే మొదటి ప్రాధాన్యమని కేంద్రమంత్రి చెప్పుకొచ్చారు.అనంతపురం: ఆపరేషన్ సిందూర్ విజయోత్సవం సందర్భంగా అనంతలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. నగరంలోని ఆర్ట్స్ కాలేజ్ నుంచి టవర్ క్లాక్ సప్తగిరి సర్కిల్ వరకు జాతీయ జెండాతో భారీ తిరంగా ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్‌తో పాటు ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ , కలెక్టర్ వినోద్ కుమార్ , ఎస్పీ జగదీష్ , జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.బాపట్ల జిల్లా: వేమూరులో ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. సమచార శాఖ మంత్రి పార్థసారధి , జిల్లా కలెక్టర్ మురళీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వేమూరు సెంటర్‌లో చలివేంద్రం ప్రారంభించారు. రైతులకు వ్యవసాయ యంత్రాలు పంపిణీ చేశారు. స్వచ్ఛంద - స్వర్ణాంధ్రలో భాగంగా మానవహారం నిర్వహించారు. వేమూరులో రోడ్ల వెంట మంత్రి పార్థసారధి, ఎమ్మెల్యే ఆనంద బాబు మొక్కలు నాటారు. పరిసరాల పరిశు




భ్రతపై ప్రజలతో మంత్రి పార్థసారధి ప్రతిజ్ఞ చేయించారు. ఉచిత వైద్య శిభిరాన్ని పార్థసారధి, ఆనంద బాబు ప్రారంభించారు.తూర్పుగోదావరి జిల్లా: దేశం కోసం సైన్యం -సైన్యం కోసం మనం అంటూ కొవ్వూరులో తీరంగ యాత్ర భారీ ర్యాలీ చేపట్టారు. ఆపరేషన్ సిందూర్‌కు అభినందనలు తెలుపుతూ కొవ్వూరు పట్టణంలో 1500 మీటర్ల జాతీయ జెండాతో తిరంగా యాత్రి నిర్వహించారు. పట్టణ ప్రముఖులు, నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో యాత్రలో పాల్గొన్నారు. ఈ యాత్రను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు.పశ్చిమగోదావరి జిల్లా: ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా భీమవరంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజినేయులు, ఏపీ ఐఐసి చైర్మన్ మంతెన రామరాజు, టిడిపి రాష్ట్ర పొలిటి బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు. విస్సాకొడేరు వంతెన వద్ద నుంచి అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహం వరకూ ర్యాలీ సాగింది.

# కూటమి ప్రభుత్వంలో శరవేగంగా కర్నూలు జిల్లా అభివృద్ధి

**కర్నూలు-నవభూమి :** కూటమి ప్రభుత్వంలో శరవేగంగా కర్నూలు జిల్లా అభివృద్ధి చెందుతుందని మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో మరో రెండుసార్లు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. కర్నూలులో ఇవాళ(ఆదివారం) కర్నూలు నియోజకవర్గంలోని ఓ హెూటల్‌లో మినీ మహానాడు జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు. టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలకు ఓర్పు అవసరమని మంత్రి టీజీ భరత్ అన్నారు. 2019 ఎన్నికల ముందు ఓ నాయకుడిని మంత్రి నారా లోకేష్ అభ్యర్థిగా ప్రకటించారని... అయినప్పటికీ ఓర్పుగా ఉన్నానని... చివరకు తనకే టికెట్ వచ్చిందని మంత్రి టీజీ భరత్ గుర్తుచేశారు.రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో 33 వార్డులను టీడీపీ కైవసం చేసుకోవాలని మంత్రి టీజీ భరత్ ధీమా వ్యక్తం చేశారు. కష్టపడే వారికే కార్పొరేటర్ టికెట్లు ఇస్తామని స్పష్టం చేశారు. తన పని తీరును మెచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశ్రమల మంత్రి పదవి ఇచ్చారని గుర్తుచేశారు. మాది పొలిటికల్ గవర్నెన్స్ అని తెలిపారు. సీ.క్యాంప్ రైతుబజార్ విస్తరణకు, అన్నా క్యాంటీన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.6కోట్లు మంజూరు చేశారని తెలిపారు. ఓర్వకల్లులో రూ.1000 కోట్లతో సెమీకండక్టర్, మరో రూ.1000 కోట్లతో ఈవీ వెహికిల్ పరిశ్రమలు ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు. గతంలో ఓర్వకల్లులో భూములు తీసుకుని పరిశ్రమలు ఏర్పాటు చేయని వారికి నోటీసులు ఇచ్చామన్నారు. అనంతపురం నుంచి ఓర్వకల్లు వరకూ పారిశ్రామిక వాడ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారని చెప్పారు. కర్నూలులో ఉన్న బీసీ భవన్ పిల్లర్ల దశలోనే ఆగిపోయిందని చెప్పారు. కోటి రూపాయలతో పనులు పున:ప్రారంభం చేస్తామని మంత్రి టీజీ భరత్ వెల్లడించారు.



# టిడిపి తీర్థం పుచ్చుకున్న వైసిపి శ్రేణులు..

**తెలుగుదేశం పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన - బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ..**





**బాపట్ల-నవభూమి :**వైసిపి అరాచక పాలనను అంతమొందించాలి 2024 ఎన్నికల తర్వాత ఆంధ్రరాష్ట్ర రాజకీయాలలో పెను మార్పులు సంభవిస్తున్నాయి. టీడీపీలో చేరేందుకు చాలా మంది నాయకులు సిద్ధంగా ఉన్నారని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు..బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆధ్వర్యంలో ఆదివారం వైసీపీ నాయకులు కర్లపాలెం మండలం కొత్త నందయపాలెం వైసీపీ గ్రామ సర్పంచ్ అట్ల వెంకటేశ్వరమ్మ, అట్ల అయ్యప్ప రెడ్డి, ఉప సర్పంచ్ ఎట్రా వెంకట రెడ్డి, 200 మంది వైసిపి కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆమేరకు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ వైసీపీ వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్ట పోయిందని గుర్తించి వైసీపీ నుంచి వచ్చే వారందరిని టీడీపీలోకి సాదరంగా ఆహ్వానిస్తామన్నారు. కర్లపాలెం మండలం కొత్త నందయపాలెం వైసీపీ గ్రామ సర్పంచ్ అట్ల వెంకటేశ్వరమ్మ, అట్ల అయ్యప్ప రెడ్డి, ఉప సర్పంచ్ ఎట్రా వెంకట రెడ్డి, వైసిపి కార్యకర్తలకు సంపూర్ణ సహకారం అందించి మండల అభివృద్ధికి అన్ని విదాల సహకరించడంతోపాటు వారి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు.

# హెచ్‌ఐవి బాధితుల పట్ల వివక్షను రూపుమాపాలి

**జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్**



**అనంతపురం మే 18 నవభూమి :** హెచ్‌ఐవి తో జీవిస్తున్న వ్యక్తులు పట్ల వివక్షను రూపుమాపాలని జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ,జిల్లా నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే ని నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీని జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రపంచవ్యాప్తంగా మే నెల మూడవ ఆదివారం అంతర్జాతీయ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే ని నిర్వహించడం జరుగుతోందన్నారు. హెచ్‌ఐవి ఎయిడ్స్ పై పోరాటంలో అసువులు బాసిన వారిని స్మరించడం, హెచ్‌ఐవి తో జీవిస్తున్న వ్యక్తులు పట్ల వివక్షను రూపుమాపటం, హెచ్‌ఐవి సోకే ప్రమాదం ఎక్కువగా ఉన్న సమూహాలైన సెక్స్ వర్కర్లు, స్వలింగ సంపర్కులు వంటి వారిపట్ల వివక్షను దూరం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ సంవత్సరం నినాదం "హెచ్‌ఐవి ఎయిడ్స్ తో చనిపోయిన వారిని మేము గుర్తించుకుంటాం, మేము మాట్లాడతాం, మేము నడిపిస్తాం" అనే నినాదంతో ఈ స్మారక దినాన్ని జరుపుకుంటున్నమన్నారు. జిల్లా సూపర్వైజర్ జి.వి.రమణ మాట్లాడుతూ...ప్రపంచవ్యాప్తంగా హెచ్‌ఐవి ఎయిడ్స్ తో చనిపోయిన వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబాలకు మరియు హెచ్‌ఐవి ఎయిడ్స్ తో జీవిస్తున్న వారికి మేమున్నాము అనే భరోసా ఇవ్వడం ఈ దినం యొక్క ఉద్దేశం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మురళి, నారాయణస్వామి, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, రిడ్స్ క్రిష్టప్ప, అనంత నెట్వర్క్ రామాంజనేయులు, రిడ్స్, లింక్ వర్కర్స్ ప్రోగ్రామ్స్ , సిఎస్సి 2.0, పి పి టి సి టి, ఏఆర్టి, ఐసీటీసీ, ఎస్ ఎస్ కే, జిల్లా వైద్యగా ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పాక్‌కు గుణపాఠం చెప్పిన భారత్

**కొలిమిగుండ్ల-నవభూమి :** మనదేశంపై ఉగ్రమూకలను ఉసిగొల్పిన పాకిస్థాన్‌కు భారత ప్రభుత్వం గట్టి గుణపాఠం చెప్పిందని రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైన నేపథ్యంలో భారత సైనికులకు సంఘీభావంగా శనివారం కొలిమిగుండ్లలో నిర్వహించిన తిరంగా ర్యాలీలో మంత్రి పాల్గొన్నారు. మొదట హైస్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ర్యాలీని ప్రారంభించారు. జడ్పీహెచ్ఎస్ నుంచి పోలీస్‌స్టేషన్, బ్యాంకు మీదుగా, ఆర్టీసీ బస్టాండు వరకు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో మంత్రి బీసీ మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో భారత్ అత్యంత శక్తివంతమైన దేశంగా ఎదిగిందన్నారు. ఇండియా జోలికొస్తే ఏం జరుగుతుందో పాకిస్థాన్‌కు మన సైనికులు రుచి చూపించారని అన్నారు. 'ఆపరేషన్ సిందూర్'లో మురళీనాయక్ వీరమరణం పొందడం బాధాకమని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మూలే రామేశ్వరరెడ్డి, వీఆర్ లక్ష్మీరెడ్డి, నంద్యాల రామేశ్వరరెడ్డి, అంబటి జయలక్ష్మీరెడ్డి, గొంగటి హుస్సేన్‌రెడ్డి, ప్రసాదు, నరసింహుడు, కామిని క్రిష్ణరంగారెడ్డి, కత్తి రాందాస్, శివరామిరెడ్డి పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత




**కనిగిరి-నవభూమి :** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. స్వచ్ఛాంధ్ర - స్వ ర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పట్ట ణంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక చర్చి సెంటరులో జరిగిన మానవహారంలో ఆయన మాట్లాడారు. వాయుకాలుష్య నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలన్నారు. ప్లాస్టిక్ వాడకం విపరీతంగా పెరిగిపోయిందని, వాటి వాడకం నియంత్రించాలని కోరారు. భూమి పొరలను ప్లాస్టిక్ దెబ్బతీస్తూ వృక్షాల పెరుగుదలకు విఘాతం కల్పిస్తుం దన్నారు. భూమి నుంచి సెగలు పెరిగి నానాటికి ఉష్ణోగ్రత శాతం పెరిగిపోయి ప్రజల ప్రాణాలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. వేసవిలో ఎండలు విపరీతంగా ఉన్నాయన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండటంతోపాటు ఆరోగ్యహితమైన పండ్ల రసాలు, మజ్జిగ, నిమ్మరసాలు వంటివి సేవించాలన్నారు. వడదెబ్బ సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా పామూరు బస్టాండు షెల్టర్‌లో పాదచారులకు, ప్రయా ణికులకు మజ్జిగ పంపి ణీ చేశారు. మానవతా సంస్థను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ప్రజాహితం కోసం సేవ చేయాలని పిలు పునిచ్చారు. ప్రతిఒక్క రూ విధిగా విరివిగా మొక్కల నాటాలని ఎమ్మెల్యే కోరారు. పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.

## సార్.. పంటలు ఎండుతున్నాయ్..!



**ధర్మవరం-నవభూమి :**మండలంలోని చిగిచెర్ల గ్రామంలో నాలుగు రోజుల క్రితం వీచిన ఈదురు గాలులకు విద్యుత సరఫరాలో అంతరాయం ఏర్పడింది. నాటి నుంచి అధికారులు విద్యుత సరఫరాను పునరుద్ధరించలేదు. దీంతో పంటలు ఎండిపోతున్నాయి.. ప ట్టించుకోండి సార్ అంటూ పలువురు రైతులు వేడుకున్నా.. ఆ అధికారులు కరుణించలేదు. మండలంలోని చిగిచెర్ల గ్రామానికి సంబంధించి రైతుల పొలాల్లో సుమారు 100 బోర్లకు పైగా విద్యుత సరఫరా గొట్లూరు సబ్‌స్టేషన నుంచి సరఫరా అవుతోంది. అయితే నాలుగు రోజుల క్రితం ఈదురు గాలులకు కరెంట్ సరఫరా నిలిచిపోయింది. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవడం లేదని రైతులు మండిపడుతున్నారు. కనీసం మండల ఏఈకు, లైనమెన్లకు ఫోనలు చేసినా వారు ఫోన కూడా ఎత్తడం లేదని, అసలు ఏమిజరిగింది .. ఎప్పు డు కరెంట్ వస్తుంది.. అనే సమాచారం కూడా ఇచ్చేవారే లేరని పలువురు రైతులు మండిపడుతున్నారు. విద్యుతశాఖ అధికారులు నిర్లక్ష్యం వీడి పంటలను కాపాడాలని కోరుతున్నారు. చిగిచెర్ల గ్రామానికి చెందిన శేఖర్‌రెడ్డి, హనుమంతరెడ్డి రెండు ఎకరాల్లో టమోటా పంట సాగు చేస్తున్నారు. టమోటా నారు నాటిన తర్వాత ప్రతి మూడు రోజుల కొకసారి నీరు పెట్టాల్సి ఉంది. అయితే విద్యుత సరఫరాలో అంతరాయం ఏర్పడి నాలుగు రోజులుగా కరెంట్ రాకపోవడంతో నాటిన టమోటా నార ఎండు దశకు చేరింది. వేలకు వేలు వెచ్చించి పెట్టుబడులు పెట్టి పంటలు సాగుచేసుకుంటున్నామని, కరెంట్ కోతలతో తీవ్రంగా నష్టపోతున్నామని ఆ రైతులు వాపోతున్నారు. కరెంట్ సరఫరా చేయాలని ట్రాన్సకో అధికారులకు తెలిపినా వారు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై ఆంధ్రజ్యోతి ఏఈ జానకీరామయ్యను ఫోనలో సంప్రదించగా ఆయన అందుబాటులోకి రాలేదు. దీంతో ఏడీ నరసింహారెడ్డిని సంప్రదించగా .. విద్యుత సరఫరా ఆగిపోయినట్లు తన దృష్టికి రాలేదన్నారు.

## సమష్టి కృషితో పారిశుధ్యం మెరుగు

**గార-నవభూమి:**సమష్టి కృషితో పారిశుధ్యం మెరుగుపర్చుకోవచ్చని కలెక్టర్ స్వప్ని ల్ దినకర్ పుండ్కర్ అన్నారు. శనివారం శ్రీకూ ర్మంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కా ర్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ము ఖ్యంగా గ్రామాల్లో ప్రతి ఒక్కరూ తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలన్నారు. ఇందుకు అధికారులు కూడా సహకరించాలన్నారు. గ్రామంలో పలు వురు ఇళ్లకు వెళ్లి పారిశు ధ్యం గురించి అడిగి తెలుసుకున్నా రు. అనంతరం ఉపాధి పథకం కింద పనులు చేస్తున్న వేతనదారులతో మాట్లాడి వారికి అందిస్తున్న సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధి పనులు వద్ద తా గునీరు, నీడ కోసం టెంట్లు, మందుల కిట్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార క్రమంలో ఎంపీడీవో ఎస్.రామ్మోహన్‌రావు, తహసీల్దార్. ఎం.చక్రవర్తి, సర్పంచ్ గోరు అనిత, ఏపీవో సంధ్యారాణి, వివిధ శాఖల అధికారులు స్థానిక పెద్దలు పాల్గొన్నారు. ఆదిత్యాలయ పరిసరాల్లో..ఆరోగ్యప్రదాత అరసవ ల్లి సూర్యనారాయణ స్వామివారి ఆలయ పరిసరాల్లో శనివారం ఆలయ సూపరింటెండెంట్ ఎస్.కనకరాజు, జిల్లా పర్యాటకా ధికారి ఎన్.నారాయణరావు ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది, తదితరులు ఆలయ పరిసరాలను పరిశుభ్రం చేసి, చెత్తను తొలగించారు. పరిసరాల పరిశు భ్రతకు కట్టు బడి ఉంటామని, స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్ర మంలో నీలయ్య, గన్నెమ్మ తదితరులు పాల్గొన్నారు. పరిశుభ్రత అందరి బాధ్యత పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పీఎంజే బాబు అన్నారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భా గంగా స్థానిక 2వ డివిజన్ బుచ్చిపేట వద్ద డివిజన్ ఇన్ చార్జి అక్కేన రాజారావు ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమం లో రెడ్డి శివ, మజ్జి జగన్, తారక్, రమణ, యశోద, ధర్మా రావు, సచివాలయ సిబ్బంది, పద్మ, సంతోషి పాల్గొన్నారు.

## రోడ్డుపై చెత్త వేస్తే జరిమానా విధించాలి: జేసీ

**నరసన్నపేట-నవభూమి:**నరసన్నపేటలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని, రోడ్డుపై చెత్త వేసిన వ్యాపారులపై జరిమాన విధించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ సూచించారు. శనివారం నరసన్నపేట పంచాయతీకార్యాలయం వద్ద స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఉపాధిహామీ పథకం వేతనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన నరసన్నపేటలో పారిశుధ్యం అధ్వానంగా ఉండడంపై అసహనం వ్యక్తంచేశారు. కాగా లెప్పర్సీకాలనీ చెందిన పలువురు తాగునీరు రావడంలేదని జేసీ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అనంతరం మడపాంలో ఓ రైస్ మిల్లును తనిఖీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో మధుసూదనరావు, సర్పంచ్ శంకరరావు, ఉపసర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, ఈవో ద్రాక్షాయిణి పాల్గొన్నారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి ప్రతిఒక్కరూ మొక్కలునాటి పర్యావరణ పరిక్షణకు తోడ్పాటు అందించాలని ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు కోరారు. స్థానిక కిడ్నీ పరిశోధన కేంద్రం,200 పడకల ఆసుపత్రి వద్ద స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అల్లు పద్మజ, సిబ్బంది పాల్గొన్నారు. పని ప్రదేశంలో టెంట్లు ఏర్పాటుచేయాలి.:ఉపాధి వేతనదారులకోసం పని ప్రదే శంలో టెంట్లుఏర్పాటు చేయాలని మండల ప్రత్యేకాధికారి మంచు కరుణా కరావు తెలిపారు. మండలంలోని కొరసవాడలో ఉపాధి వేతనదారులతో స్వచ్ఛాంధ్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమంలోభాగంగా పారిశద్యంపై ప్రతిజ్ఞ చేయిం చారు. కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రకుమారి, డీటీ ప్రసాదరావు, సర్పంచ్ ఉమాదేవి, కార్యదర్శి కృష్ణంరాజు పాల్గొన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి /ప్రతిఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో కె.అప్పలనాయుడు కోరారు. శీముఖలింగంలో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. జలుమూరులో తహసీల్దార్, మండలపరిషత్ కార్యాలయాల చుట్టు పిచ్చిమొక్కలు తొలగించి శుభ్రం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జె.రామారావు, ఆర్ఐ కిరణ్, మండలసర్వేయర్ తర్ర నాగేశ్వరరావు,ఈవోపీఆర్డీ ఉమా మహేశ్వరరావు, రెవెన్యూ, పంచాయతీరాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత నియోజకవర్గంగా మారుద్దాం

**మార్కాపురం-నవభూమి :** మార్కాపురం నియోజకవర్గాన్ని ప్లాస్టిక్‌రహిత నియోజకవర్గంగా మారుద్ధామని ఎ మ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలో శనివారం స్వర్ణాంధ్ర - స్వ చ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా బీట్ ద హీట్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా మన్సిపల్ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పక్షులకు దాహార్తిని తీర్చేందుకు నీటి తొట్లతో నీటిని నింపారు. దాణా అందించారు. గాంధీ పార్కులో మొక్కలు నాటా రు. పాదచారులకు మజ్జిగ ప్యాకెట్లు పం పిణీ చేశారు. స్థానిక గాంధీ పార్కు నుం చి దోర్నాల బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ ప్రయాణికుల కోసం ము న్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలన్నారు. బహిరంగ ప్ర దేశాల్లో చెత్త వేయరాదన్నారు. మన ఊరి పరిశుభ్రత మన చేతుల్లోనే ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణరెడ్డి, మున్సిపల్ ఏఈ భూపాల్‌రెడ్డి, మెప్మా సిబ్బంది, టీడీపీ నా యకులు తాళ్లపల్లి సత్యనారాయణ, వెంకటరెడ్డి, ఖాశిం పాల్గొన్నారు. మార్కాపురం రూరల్ : పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం ఉంటుందని తహసీల్దార్ చిరంజీవి తెలిపారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న ఖాళీ స్థలం లో తహసీల్దార్ చిరంజీవి సిబ్బందితో కలి సి స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ పరిసరాలలో చెత్త చెదారాన్ని వేయకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు పశువుల వ్యర్థాలను ఇంటి పరిసరాలలో వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధికారులు గ్రామాలలో ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్వోలు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని చింతగుంట్ల గ్రామంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో సచివాలయ ఉద్యోగులు ప్రజలకు స్వచ్ఛ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. గిద్దలూరు : మండలంలోని కెఎసపల్లి పంచాయతీలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఏపీఈడీవో రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ అనంతరం స చివాలయం వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశా రు. ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్మించిన పశువుల నీటి తొట్టెను పరిశీలించారు. మొక్కలు నాటారు. చెత్త సేకరణ కోసం




రిక్షాలను ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి రోజూ చెత్త సేకరణ చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూ టీ ఎంపీడీవో చెన్నారా వు, స్వచ్ఛ భారత్ ప్రతినిధి బాబూరావు, ఏపీవో రమణి, సచివాలయ కార్యదర్శులు రాఘవరావు, భాస్కర్, సర్పంచ్ ఎలిజబెత్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. పొదిలి : ప్రతి ఒక్కరూ స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర సాధనకు కృషి చేయాలని నగరపంచాయతీ కమిషనర్ కేఎల్ఎన్‌రెడ్డి అన్నారు. శనివారం నగరపంచాయతీ కార్యాలయం నుంచి పెద్దబస్టాండ్ వరకు స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా బీట్ ది హీట్ కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతినెలా మూడో శనివారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున చలివేంద్రాలు, హెల్త్ క్యాంపులను నిర్వహించాలని సూచించారు. దా తలు ఎవరైనా ఉంటే ప్రజల కోసం చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. పెద్దబస్టాండ్ సెంటర్లో చలివేంద్రం, హెల్త్‌క్యాంపు ఏర్పాటు చేసి మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో విజయలక్ష్మి స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అందరితోనూ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మారుతీరావు, పంచాయతీ సెక్రెటరీ శ్రీకాంత్, ఈవోఆర్డీ గుత్తా శోభన్‌బాబు, సీనియర్ సూపరింటెండెంట్ శ్రీనివాసరెడ్డి, వైద్య సిబ్బంది, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. పెద్దారవీడు : ఎంపీడీవో జాన్‌సుందరం ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, ఉద్యోగులు స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పారిశుధ్యాన్ని పాటించాలని, ప్లాస్టిక్‌ను నిషేధించాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు జీ రామనారాయణరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, ఏపీఎం కృపావతి, ఆశాలు పాల్గొన్నారు.

## ప్రాణాలు పోతున్నా.. పట్టించుకోరా?

**రణస్థలం-నవభూమి:** జిల్లాలో కార్మికులకు భద్రత కరువైంది. క్వారీలు, పరిశ్రమలు, భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. తరచూ ప్రమాదాలు చోటుచేసుకోగా.. ఒక్కోసారి కొంతమంది ప్రాణాలు కోల్పోతున్నారు. మరికొంతమంది క్షతగాత్రులుగా మిగులుతున్నారు. కార్మికుల ప్రాణాలు పోతున్నా.. యాజమాన్యాలు పట్టించుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో పైడిభీమవరం పారిశ్రామికవాడతోపాటు పలాస ప్రాంతంలో జీడి పరిశ్రమలు ఉన్నాయి. టెక్కలి, పొందూరు వంటి ప్రాంతాల్లో క్వారీలు నడుస్తున్నాయి. పరిశ్రమల్లో కార్మికులకు భద్రత లేదు. కార్మిక చట్టాలను సైతం యాజమాన్యాలు తుంగలో తొక్కుతున్నాయి. యంత్రాల మధ్య పనిచేసే కార్మికులకు హీట్ రెసిస్టెంట్ ఆప్రాన్లు, గమ్‌బూట్లు, హెల్మెట్లు గ్లౌజులు విధిగా అందించాలి. వీటిని అందించడంలో పరిశ్రమల యాజమాన్యాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. దీంతో పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగినప్పుడు కార్మికులు మృత్యువాత పడుతున్నారు. బాధితులకు నామమాత్రంగా పరిహారం అందించి యాజమాన్యాలు చేతులు దులుపుకొంటున్నాయి. అందని ఈఎస్ఐ సేవలుజిల్లాలో పైడిభీమవరంలో దాదాపు 30 పరిశ్రమలున్నాయి. వీటిలో తరచూ ప్రమాదాలు జరిగి కార్మికులు మృత్యువాత పడుతూనే ఉన్నారు. ప్రస్తుతం జిల్లాలో 22,800 మంది కార్మికులు గుర్తింపు పొందారు. కానీ వీరికి ఈఎస్ఐ సేవలు మాత్రం అందుబాటులోకి రావడం లేదు. పైడిభీమవరం పారిశ్రామిక వాడలో ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు విశాఖ, లేదా విజయనగరం తరలించాల్సి వస్తోంది. అత్యవసర వైద్యం అందక చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారు. అందుకే తక్షణం 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రితో పాటు అత్యాధునిక వైద్యసదుపాయాలు అందుబాటులోకి తేవాలని కార్మికులు కోరుతున్నారు. కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అమ్మో క్వారీలు..జిల్లాలో వంద వరకూ క్వారీలు నడుస్తున్నాయి. అందులో అనుమతి ఉన్నవి కొన్నే. ప్రధాన రాజకీయ కుటుంబాలకు చెందిన వారి చేతిలో క్వారీలు ఉన్నాయి. అక్కడ ప్రమాదాలు జరిగి కార్మికులు మృత్యువాత పడుతున్నా.. బయటకు రాకుండా మేనేజ్ చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. టెక్కలి, నందిగాం, పొందూరు, కంచిలి, పలాస మండలాల్లో క్వారీల నిర్వహణ అధికం. ఇక్కడ ప్రమాదాలు నిత్యకృత్యంగా మారాయి. కానీ వెలుగుచూసిన ఘటనలు కొన్నే. రాజకీయ జోక్యంతో అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవానికి మైన్స్ మేనేజర్ పర్యవేక్షణలో గ్రానైట్ క్వారీ నిర్వహణ పనులు చేయాలి. కాగా జిల్లాలోని గ్రానైట్ క్వారీల్లో మైన్స్ మేనేజర్ పోస్టులు ఎక్కడా భర్తీకాలేదు. ఫలితంగా క్వారీల నిర్వహణ అడ్డగోలుగా సాగుతోంది. గ్రానైట్ క్వారీల్లో పేలుళ్లకు చీఫ్‌కంట్రోలర్ ఆఫ్ ఎక్స్‌ప్లోజివ్స్, చెన్నై అనుమతులు ఉండాలి. కానీ జిల్లాలో ఆ పరిస్థితులు ఎక్కడా లేవు. గతంలో కోటేశ్వరరావు కలెక్టర్‌గా వ్యవహరించినప్పుడు గ్రానైట్ క్వారీల్లో పేలుళ్లకు సంబంధించి ఎన్‌వోసీలు



జారీచేశారు. ఆ తరువాత ఎన్‌వోసీల జారీ ప్రక్రియ గాలికొదిలేశారు. జిల్లాలో టెక్కలి, కోటబొమ్మాళి, నందిగాం, మెళియాపుట్టి, సారవకోట, పాతపట్నం తదితర ప్రాంతాల్లో గ్రానైట్ క్వారీలు ఎక్కువగా ఉన్నాయి. టెక్కలి ప్రాంతంలో గూడేం, సొంటినూరు, లింగాలవలస, అడ్డుకొండ, మొఖలింగాపురం తదితర ప్రాంతాల్లో క్వారీలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా క్వారీల్లో యథేచ్ఛగా పేలుళ్లు జరుగుతున్నా పోలీసులు సైతం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. క్వారీల్లో ఏదైనా ప్రమాదం జరిగితే.. మృతుల కుటుంబ సభ్యులకు యాజమానులు కొంత పరిహారం ఇచ్చి చేతులు దులుపుకొంటున్నారు. భద్రతా ప్రమాణాలు మాత్రం పాటించడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్వారీల్లో ప్రమాదాలు జరిగినప్పుడు అధికారులు హడావుడి చేయడం, ఆ తరువాత వాటి ఊసు మరిచిపోవడం పరిపాటిగా మారిందని ఆరోపిస్తున్నారు. కానరాని తనిఖీలు వాస్తవానికి ప్రతి మూడు నెలలకు ఒకసారి పరిశ్రమలను తనిఖీ చేయాలి. ఇన్‌స్పెక్టరీ ఆఫ్ ఫ్యాక్టరీస్, భూగర్భ గనుల శాఖ, కార్మిక శాఖ అధికారులు తనిఖీ చేయాలి. కానీ ఈ అధికారులు ఎక్కడుంటారో చెప్పలేని పరిస్థితి నెలకొంది. జిల్లాల విభజన జరిగినా.. ఈ కార్యాలయాలు మాత్రం ఉమ్మడిగానే కొనసాగుతున్నాయి. సిబ్బంది కొరత సాకుతో తనిఖీలు సక్రమంగా సాగడం లేదు. పరిశ్రమల నిర్వహణలో యాజమాన్యాల నిర్లక్ష్యం, భద్రతాచర్యలు పాటించకపోవడం, కార్మిక చట్టాలను అమలు చేయకపోవడంతో కార్మికులు నష్టపోతున్నారు. ఇప్పటికైనా కార్మికుల భద్రతపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరముంది. పట్టించుకోని కార్మిక శాఖ జిల్లాలో కార్మిక శాఖ ప్రేక్షక పాత్రకే పరిమితమవుతోంది. పరిశ్రమలు మూతపడుతున్నా పట్టించుకోవడం లేదు. కార్మిక చట్టాలను అమలుచేయకపోయినా చర్యలు తీసుకోవడం లేదు. కనీసం పరిశ్రమల్లో భద్రతా చర్యలు ఎలా ఉన్నాయో తనిఖీ చేసేందుకు కూడా ముందుకు రాకపోవడం దారుణం. ఇప్పటికైనా దృష్టి పెట్టాలి. భద్రత గాలికి..కార్మికుల భద్రతను గాలికొదిలేస్తున్నారు. పరిశ్రమల వద్ద కనీస భద్రతా చర్యలు చేపట్టడం లేదు. క్వారీలు సైతం ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నారు. ప్రమాదాలు జరిగి కార్మికుల ప్రాణాలు కోల్పోయే సమయంలో రేటు కట్టి చేతులు దులుపుకొంటున్నారు. కార్మిక చట్టాలు అమలుకావడం లేదు. చనిపోతున్నా పరిహారం దక్కడం లేదు.

## వైసీపీ కీలక నేత అనుచరుడి దౌర్జన్యం

**కాకినాడ-నవభూమి:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో భూకబ్జాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘోరంగా ఓడిపోయి.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కూటమి ప్రభుత్వానికి వరుసగా గత జగన్ ప్రభుత్వంలో నష్టపోయిన బాధితులు ఫిర్యాదు చేస్తున్నారు. బాధితుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. భూకబ్జాలు చేసే అక్రమార్కులపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తాజాగా కాకినాడలో వైసీపీ కీలక నేత ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి అనుచరుడు చేసిన భూ కబ్జా బయటకు వచ్చింది. రూ.2కోట్ల విలువైన స్థలం కబ్జా చేశారంటూ పోలీసులకు రిటైర్డు ఎయిర్‌ఫోర్స్ అధికారి వెంకట రామానాయుడు ఫిర్యాదు చేశారు. తన పదవీ విరమణ తర్వాత వచ్చిన డబ్బుతో సర్పవరంలో 700 గజాలు కొనుగోలు చేశానని వెంకట రామానాయుడు తెలిపారు. ఖరీదైన స్థలాన్ని ద్వారంపూడి అనుచరుడు కబ్జా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తన స్థలం కోసం వెళ్తే కొన్నేళ్లుగా ద్వారంపూడి అనుచరుడు దౌర్జన్యం చేస్తున్నారని కన్నీళ్లు పెట్టుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సీఎం చంద్రబాబు,



డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లకు ఇటీవల తన స్థలం కబ్జాపై వెంకట రామానాయుడు ఫిర్యాదు చేశారు. శనివారం రాత్రి సర్పవరం పోలీసులకు వెంకట రామానాయుడు, అతని భార్య ఫిర్యాదు చేశారు. తన భూమిని కబ్జా చేసి తననే బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది వ్యక్తులతో తనను ద్వారంపూడి అనుచరుడు బెదిరించారని వెంకట రామానాయుడు వాపోయారు. ఈ వ్యవహారంతో గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన భూకబ్జాలు మరోసారి చర్చకు వచ్చాయి. ఇప్పటికైనా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

## విస్తృతంగా వనాలు పెంచాలి



**సబ్బవరం-నవభూమి :**భూ తాపాన్ని తగ్గించేందుకు విస్తృతంగా వనాలను పెంచాలని కలెక్టర్ విజయకృష్ణన్ పేర్కొన్నారు. 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని బాటజంగాలపాలెంలో నిర్వహించిన 'బీట్ ది హీట్' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భౌగోళికంగా వస్తున్న మార్పుల కారణంగా కొన్నేళ్లుగా భూమిపై ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. భూ తాపం నుంచి భవిష్యత్తు తరాలను రక్షించుకునేందుకు పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని, ప్రతి కుటుంబం ఏటా కనీసం 10 మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నందున వడదెబ్బబారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, ఎక్కువ నీరు తాగాలని సూచించారు. వడదెబ్బకు గురైతే వెంటనే ఆస్పత్రికి వెళ్లి వైద్యం పొందాలన్నారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కలిగించాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. అంతకుముందు ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించి డాక్టర్ ఆశతో మాట్లాడారు. మండలంలో మాతృ మరణాలు ఎక్కువగా ఉన్నాయనీ, హైరిస్కు కేసులను నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. జాతీయ రహదారి పక్కన బాటసారులకు షెల్టర్‌ను, పశువుల దాహార్తిని తీర్చేందుకు నిర్మించిన నీటి కుండీలను ప్రారంభించారు. సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. క్యాన్సర్ టెస్టింగ్ సెంటర్ ఆవరణలో మొక్కలు నాటారు. కలెక్టర్ పర్యటనలో జడ్పీ డిప్యూటీ సీఈవో కె.రాజుకుమార్, డీపీవో ఆర్.శిరీషారాణి, డీపీఆర్‌సీ కో-ఆర్డినేటర్ ఇ.నాగలక్ష్మి, మండల ప్రత్యేకాధికారి కె.రమామణి, తహసీల్దార్ బి.చిన్నికృష్ణ, ఎంపీడీవో పి.పద్మజ, సర్పంచ్ పడాల వెంకటరమణ, తదిరతులు పాల్గొన్నారు.

## సచివాలయాల్లో సర్వర్ డౌన్

**అనకాపల్లి-నవభూమి :**కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు, పాత రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియకు సర్వర్ సమస్య ప్రతిబంధకంగా తయారైంది. సాంకేతిక సమస్యలతో సర్వర్ తరచూ మొరాయిస్తుండడంతో దరఖాస్తుదారులు గంటల తరబడి వేచి వుండాల్సి వస్తున్నది. ముఖ్యంగా కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తుచేసుకుంటున్న వారు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కొత్త రేషన్ కార్డుల మంజూరుతోపాటు ఇప్పటికే ఉన్న కార్డుల్లో కొత్తగా కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం, పేర్లలో తప్పులు సరిచేసుకోవడం, కార్డుల విభజన, చనిపోయిన వారి పేర్ల తొలగింపు, చిరునామాల మార్పు వంటి వాటికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఇందు కోసం సమీపంలో వున్న గ్రామ/ వార్డు సచివాలయాలకు వెళ్లి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. కొత్తగా పెళ్లియిన వారు, ఇంతవరకు రేషన్ కార్డులు లేని కుటుంబాలు, పిల్లల పేర్లు ఇంతవరకు రేషన్ కార్డులో చేర్చని కుటుంబాలు దరఖాస్తు చేయడానికి సచివాలయాలకు క్యూ కడుతున్నారు. దరఖాస్తుల స్వీకరణను ఈ నెల 7వ తేదీన ప్రారంభించారు. మొరాయిస్తు సర్వర్లు జిల్లాలో 522 గ్రామ/ వార్డు సచివాలయాలు వున్నాయి. ఇక్కడ వుండే సిబ్బంది, ప్రజల నుంచి రేషన్ కార్డులకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి. కానీ జిల్లాలో సగానికిపైగా కార్యాలయాల్లో పౌరసరఫరాల శాఖకు చెందిన వెబ్‌సైట్ కనెక్ట్ కావడం లేదు. నాతవరం, గొలుగొండ, రోలుగుంట, రావికమతం, బుచ్చెయ్యపేట, మాడుగుల, మునగపాక మండలాల్లోని శివారు గ్రామాల్లో ఈ సమస్య అధికంగా వుంది. సర్వర్ తరచూ డౌన్ అవుతుండడంతో దరఖాస్తుల అప్‌లోడ్‌లో తీవ్ర జాప్యం జరుగుతున్నది. మండల కేంద్రాలు, పట్టణ ప్రాంతాల్లో ఉదయం 11 గంటల నుంచి గంటపాటు మాత్రమే వెబ్‌సైట్ పనిచేస్తున్నది. తరువాత మొరాయిస్తున్నది. దరఖాస్తుదారుని వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తుండగానే వెబ్‌పేజీ ఫ్రీజ్ అవుతున్నది. దీంతో వివరాలను మళ్లీ మొదటి నుంచి నమోదు చేయాల్సి వస్తున్నది. ఒక దరఖాస్తు అప్‌లోడ్ కావడానికి రెండు, మూడు గంటల సమయం పడుతున్నది. దీంతో కొన్ని సచివాలయాల సిబ్బంది రేషన్ దరఖాస్తులను మాన్యువల్‌గా స్వీకరిస్తున్నారు. సర్వర్ పనిచేసినప్పుడుఅప్‌లోడ్ చేసి, దరఖాస్తుదారులను మరోసారి పిలిపించుకుని ఈ-కేవైసీ చేస్తున్నారు.

## కన్నతల్లికి గర్భశోకం



**సబ్బవరం-నవభూమి :**ఏడాది వ్యవధిలోనే ఇద్దరు చిన్నారులను కోల్పోయిన ఆ తల్లికి కడుపుకోత మిగిలింది. గత సంవత్సరం అనారోగ్యంతో చిన్న కుమారుడు మృతిచెందగా, శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పెద్ద కుమారుడు కూడా శాశ్వతంగా దూరమయ్యాడు. అనకాపల్లి-ఆనందపురం జాతీయ రహదారిపై సబ్బవరం మండలం బొర్రమ్మ గెడ్డ వద్ద ఆగి ఉన్న బొలేరో వాహనాన్ని, వెనుక నుంచి వస్తున్న బైక్ ఢీకొనడంతో బాలుడు మృతిచెందాడు. బైక్ నడుపున్న తండ్రికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటనకు సంబంధించి ఎస్ఐ పి.సింహాచలం, బాలుడి బంధువులు తెలిపిన వివరాలిలా వున్నాయి. నాతవరం మండలం నాయుడుపాలెం గ్రామానికి చెందిన నక్క అప్పలనాయుడు, అప్పలకొండ సోదరులు. వీరు కుటుంబాలతో సహా ఆనందపురం మండలం గిడిజాల సమీపంలోని నీలకుండీలు వద్ద నివాసం వుంటూ, అక్కడే వున్న ఫ్లైయాష్ ఇటుకల తయారీ ఫ్యాక్టరీలో పని చేస్తున్నారు. సొంతూరులో అమ్మవారి పండుగ వుండడంతో ఇటీవల వెళ్లారు. శనివారం ఉదయ తొలుత అప్పలకొండ, అతని భార్య మంగ ద్విచక్ర వాహనంపైన, గంట తరువాత అప్పనాయుడు, భారా పద్మ, కుమారుడు మనోజ్ (9) మరో బైక్‌పై బయలుదేరారు. సబ్బవరం మండలం చిన్నయ్యపాలెం సమీపంలో బొర్రమ్మ గెడ్డ వద్ద ఆగిఉన్న బొలేరో వ్యాన్‌ను అప్పలనాయుడు గమనించక బైక్‌తో బలంగా ఢీకొన్నాడు. బైక్‌పై ముందు కూర్చున్న మనోజ్‌కు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందాడు. అప్పలనాయుడు తీవ్రంగా, పద్మ స్వల్పంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న ఎస్ఐ పి.సింహాచలం సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లారు. క్షతగాత్రులను 108 వాహనంలో పెందుర్తిలోని ఒక ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అప్పలనాయుడు పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుంచి కేజీహెచ్‌కు తరలించారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న అప్పలకొండ, మంగ వచ్చి విగతజీవిగా మారిన మనోజ్‌ను చూసి కన్నీరుమున్నీరు అయ్యారు. మనోజ్ తమ్ముడు శర్వాన్ సత్యనారాయణ గత ఏడాది అనారోగ్యంతో మృతిచెందాడని, మిగిలిన ఒక్కగానొక్క కుమారుడు ఇప్పుడు రోడ్డు దూరమయ్యాడని వారు వాపోయారు. అప్పలకొండ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రి మార్చురీకి తరలించారు.